# గురులఘువులు

**ఆనందవర్ధన**

లోకంలో విభిన్న తత్వాలవారు మనకను దినం కనుపిస్తుంటారు. మనకుఒక్కొక్కరి పైన ఒక్కొక అభిప్రాయం ఏర్పడుతుంది. కొందరిని చూస్తే ఎనలేని గౌరవము, మరి కొందరిని చూస్తే అంతులేని అసహ్యము కలుగుతుంటయ్. కొందరినిచూస్తే ప్రేమ, మరికొందరిని చూస్తే భయం. అలాగే వెంకట్రావుని చూస్తుంటే ఒక్కొకసారి పరిహాసంగా నవుతాం, మరొకమారు జాలి తలుస్తాం.

'వెంకట్రావు వింతమనిషి' అంటారు, కొందరు. మరికొందరు 'చాలా మాంచివాడు సుమండీ!' అంటారు. వాళ్ళదృష్టిలో మంచివాడు అంటే, ఛాందసుడు. తెలివితక్కువవాడు. అమాయకుడు, అని. వెంకట్రావు త్రికాలాలు సంధ్య వారుస్తాడు. వచ్చే చలికాలంలోకూడ తెల్లవారు జామునే లేచి రామనామోచ్ఛరణ చేసుకుంటూ కాలవకెళ్ళి స్నానం చేసి వస్తాడు. సుమారు ఎనిమిదింటివరకు సంధ్య వారుస్తునే వుంటాడు. రోజుకు రెండు సార్లే భోంచేస్తాడు. కాఫీ, సిగరెట్ అంటే ఏమిటో కూడా తెలీదు. నోట్లో వేలుపెట్టి కొరుకు నాయనా! అన్నా కొరకలేనంతమాయకుడు వెంకట్రావు. వెంకట్రావు ఎంత మంచివాడంటే రజతోత్సవం కాదుగదా దాని అమ్మమ్మలా ఆడిన సినిమా కూడా చూచేవాడు కాదు.

వెంకట్రావు కాలేజీకి వచ్చిరాగానే క్లాసులో కూర్చొని పుస్తకాల్లో దాచిన సరస్వతి, వినాయకుడు, లక్ష్మీల బొమ్మలు బయటకుతీసి అరమూతగా కనురెప్పలు మూసి, భక్తిప్రపత్తులతో చేతులు జోడించి కొద్దిగా పెద్దగా "తల్లీ నిన్ను దలంచి......." "తుండము నేకదంతమును......" "సరస్వతీ నమస్తుభ్యం. ...." ఇత్యాదయ: పద్యాలు శ్లోకాలన్నీ ఏకబిగిని వల్లించి (ప్రిన్స్‌పాల్ కాదుగదా, ఆఖరికి ఆడపిల్లల నవ్వులుకూడ పట్టించుకోక) చెంపల మీద వాతలు తేలేట్టు ఫెల్ ఫెల్ మని మరీ వాయించుకుంటాడు.

ఒకసారి విద్యార్థులందరూ సినిమాల గురించి మాట్లాడుకుంటూ "ఏవిరా వెంకట్ నీవు చూచిన చివరి సినిమా ఏదిరా" అని అడిగాడు ఒక కుర్రాడు. వెంటనే వెంకట్రావు టపీమని 'బాలరాజు' అన్నాడు. ఆవార్త విద్యార్థుల నసాళానికంటే, 'ఆ' అని అందరు నోళ్ళు తెరవగా, ఆశబ్దానికి కళాశాల ప్రిన్స్‌పాలులవారు విచ్చేసి, అసలు సమాచారాన్ని సేకరించినవారై, వచ్చే నవ్వు నాపుకోలేక పొట్ట చేత్తో పట్టుకుని వచ్చిన దోవనే పోయిన మరికొంత సేపటికిగాని కుర్రకారంతా ఈలోకంలోకి రాలేదు. వెంకట్రావు దృష్టిలోకి 'సినిమా ప్రపంచంలో తెలిసిందల్లా నాగేశ్వర్రావు, అంజలీదేవి, రేలంగి. పాపం! పేపర్లో ఎప్పుడు చూశాడో వెంకట్రావు సత్యజిత్‌రాయ్‌కి ప్రైజు వచ్చిందని, సినిమా విద్యార్థులంతా బీనారాయ్‌ని గురించి మాట్లాడుకుంటుండగా, తన తెలివిని ఒలకబోసుకోవాలన్నట్టుగా "మీరెన్నయినా చెప్పండి సత్యజిత్ రాయ్‌లా యాక్ట్‌చేసే హీరోయిన్ ఎవరూ లేరు." ఆమాటవిన్న విద్యార్థిలోకమంతా, ఉడ్డుగుడుచుకుని తేరుకునేటప్పటికి అరగంట పట్టింది.

అందరి విద్యార్థుల్లా నేనూ ఎందుకు హోటల్‌కి ఎందుకెళ్ళగూడదనుకున్నాడు వెంకట్రావు. ఎలాగైతేనేం హోటల్‌కి వెళ్ళాలనే నిశ్చయించుకున్నాడు. అలా నిశ్చయించుకున్న వెంకట్రావు గుండె జి. టి. లాగా యాభై మైళ్ళ స్పీడులో చర్చిలోని గంటలా కొట్టుకుంటుండగా బలవంతాన స్పీడోమీటర్‌ని వెనక్కుతిప్పి ధైర్యంగా కొత్తగా పెట్టిన ఓగుజరాతీ హోటల్లోకి అడుగుపెట్టాడు. నలుగురికి కనుపించేట్టు కూర్చుంటె ఎరుగున్నవారెవరన్నాచూచి గోలచేస్తారేమోనని కొద్దిగా లోపలికెళ్ళి కూర్చున్నాడు. అన్నిటికన్న ఉత్తేజమునిచ్చు పానీయము టీ గదా యనుకొని సర్వర్‌కి టీఆర్డర్‌చేసి పెద్దఫోజులో తల పైకెత్తి చూచాడు. "మిలిటరీ సెక్షన్" అన్న అక్షరాలు ఎర్రని మాంసపు కండల్లా కనుపించగా మనసు చెదిరి గుండె బెదిరి తడబడుతున్న అడుగులతో వడివడిగా బయటకువచ్చి, చొక్కాలోనుంచి జందెం చెవిమీద వేసుకుని ఏకాఏకి సరాసరి సోడాకొట్టుదగ్గిర సోడా ఒకటి కొట్టించుకుని తనుచేసిన పాపపరిహారార్థం ఇన్ని సోడానీళ్ళు కుడిచేతిలో పోసుకుని ప్రోక్షించుకుని, మరీ ఆత్మశాంతి పొందాడు.

వెంకట్రావు చిన్నతనంనుంచి ఇటువంటి మనస్తత్వాన్ని పెంపొందించుకున్నాడు. యూనివర్సిటీ చేరగానే అంటకత్తెర కాస్త క్రాఫింగా మారింది. అతను ఎంతమారినా అతని నడవడికతను శతయోజనాలదూరంనుండి దుర్భిణివేసి చెప్పవచ్చు. యూనివర్సిటీలోకూడ త్రికాలాలు సంధ్యవార్చేవాడు. అంతదూరానవున్న మెస్‌కి పెద్దాపురం పట్టుపంచె ఓణ్ణిగోచి పెట్టి, తడి అంగవస్త్రంమీద వేసుకుని చేతిలో రాగిచెంబుతో భోజనానికి పోతుంటే కొత్తగా మొదటి సంవత్సరంలో చేరినవాళ్ళ దగర్నుండి ఫైనలియ్యరువరకూ ఆడామగా విచక్షణ లేకుండా అందరూ నమస్కారాలుచేసి (ఎగతాళి పట్టించటానికే అనుకోండి) భక్తి ప్రపత్తులతో దోవ యిచ్చేవారు. మరికొందరు భక్తకోటిలోనివారు అతగాణ్ణి అక్కడే తపీమని నిలదీసి లెక్కలు గట్రా చెప్పించుకుని మరీ వదిలేవారు.

ఇంతవరకూ వెంకట్రావుని గురించి వర్ణించినందుకు పాఠకులు క్షమించాలి. ఇదిగో అసలు కథలోకి వస్తున్నాం. .

ఇటువంటి 'అమాయకు'డైన వెంకట్రావుకి తను చదువుతున్న కాలేజీలోనే ఎకనమిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. ఈలోపలే ఆపరి శుద్ధ శ్రోత్రియ శిఖామణికి వివాహమూ అయింది. భార్యను తీసుకురావటమే తరువాయి.

ఎకనమిక్స్ లెక్చరర్ వెంకట్రావు మొదటి రోజు ఫుల్‌సూటు బనాయించి కాలేజికి బయల్దేరాడు. గాంధి చౌకులోకి రాగానేరోడ్డంతా మాంచి యమారద్దీలో వుంది. అటువంటి యమారద్దీలో పోలీస్ కాషన్‌కూడ లెక్కచేయక ద్విచక్ర వాహనారూఢుడైన ఒక కళాశాల భామిని పోలీసు గొడుగుచుట్టూ రెప్పపాటులో భూమికి నలభైఐదు డిగ్రీల కోణంలో వాలి రెండొందలడెభ్భై డిగ్రీల భూప్రదక్షిణాన్నిపూర్తి

చిక్కుకుపోయింది. ఆవిడ నైలాన్‌చీరె సైకిల్ పెడలుతో పెనవేసుకుపోయింది. ఆవిడ నైలాన్‌చీరె సైకిల్ పెడలుతో ఎరెవలాడటం చూచిన వెంకట్రావు "అర్‌రే!" అని రోడ్డు కడ్డం పడ్డాడు.

వెంకట్రావు ఆశ్చర్యానికి ఆ అబల గుండె చెదిరి అమాంతం బెదిరితొక్కుతున్న సైకిల్‌ని ఎదురుగా వస్తున్న సైకిలు రిక్షాకు రాసి ప్రక్కనే పెరుక్కుండ పెట్టుకున్న ముసలమ్మ మీద పడింది. ఏ తత్పర్యవసానంగా ఒక గ్రోసు సైకిళ్ళు, అరడజను కార్లు, పావుడజను లారీలు ఒక డజను రిక్షాలు ఎక్కడి వక్కడ బ్రేకులు వేసుకుని స్తంభించి పోయినయ్.

ఆ అబల సంరక్షణార్థం పరోపకార పరీణులైన పురుషపుంగవులు కొందరు ఆమెచెంత చేరారు. ఒకడామెను లేవదీయబోయాడు. ఏక వస్త్రపరిధానను, నను ముట్టకుమన్న ద్రౌపది వలే దూరంగా జరిగింది. మరొక డామె సైకిల్ వంకర తీసాడు. ఎలాగైతేనేం అంతా కలిసి ఆ అమ్మాయిని ఆ అమ్మాయీమణి వాహనాన్ని, మరొకవాహనం మీద వేసి, 'జాగ్రత్త!' అని హెచ్చరించి మరీ ఆమెను పంపించారు.

ఇదంతా చూచిన వెంకట్రావు లేతహృదయం ఐస్‌క్రీంలా కరిగిపోయింది. ఏ తత్సంఘటనకు కారణం తనేమోననుకున్నవాడై, భయం ఆవహించగా, తడబడుతున్న అడుగులతో వెనకెవరో తరుముతున్నట్లుగా వడివడిగా కాలేజీకి దారితీశాడు.

ఆరోజు వెంకట్రావు జీవితంలో చాలా దుర్దినం.

• • •

వెంకట్రావు రూములో కూర్చుని తనజీవితంలోని అపశకునాలను పొరపాట్లు, తుడిపివేతలను ఒకదానివెంట ఒకటి తలపోస్తున్నాడు. ఒక్కసారిగా చిన్నతనంలో తనను ముద్దుగా పెంచిన అమ్మమ్మ గుర్తుకురాగా, 'కేర్' మని ఏడుద్దామనుకుని గదితలుపులు వేసొచ్చి, 'బౌర్' మరి దిండులో తల దూర్చాడు. తనభార్య అనసూయ దగ్గరుంటె ఎంతగా ఓదార్చేదో ననుకున్నవాడై, అనసూయ తనకు వ్రాసిన ఉత్తరాన్ని చదవడంఆరంభించాడు. ఆమె తన అసమర్థతను విద్యాహీనతను వెల్లడి చేసింది. వెంటనే వెంకట్రావు కాగితం కలం తీసుకున్నాడు. జరిగిన విషయాలు వ్రాయడానికి. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతున్నా, బలవంతాన కలంతో బరబర వ్రాస్తున్నాడు.

'అనూ!

నీవు ఎంత అసమర్థురాలివో నేనూ అంతేనేమో! నా అసమర్థతవల్ల ఏవి చెయగూడదనుకుంటున్నానో అవే చేస్తున్నాను. నేను గాభరాపడ్డవటంవల్ల ప్రతిదీ ముందె వూహించుకుని ఇప్పులో కాలేస్తుంటాను.

ఈ ప్రిన్సిపాల్ నన్నెరుగు. నేను చదువుకుందీయనదగ్గరే. నన్నుచూచి సాదరంగా ఆహ్వానించారు. నా పేరుచెప్పి అప్లికేషను అందించగా ఆయన అమాంతం ఆశ్చర్యంతో 'ఆ' అని నోరు తెరచి తేరుకుని, కరచాలనం చేస్తూ, "మిస్టర్ వెంకట్రావు! చాలా మారిపోయావోయ్?" అని రెండే రెండు ఖాళీలు ఎకనమిక్సు డిపార్టుమెంటులో వున్నాయని ఒకదాంట్లో ఒకమ్మాయొచ్చి చేరిందనీ, రెండవదిమాత్రం ఖాళీగావుందనీ, అది నా కిచ్చారు. నేను సరేనని జాయిన్ అయ్యాను.

అన్నట్లు మరిచాను.,

మొదటిరోజు కాలేజీకి బయలుదెరగా, ఓ అమ్మాయి సైకిలు మీదనుండి పడింది. ఒక విధానచూస్తే, అందుక్కారణం నేనేమోనని నాకు చాలా సిగ్గుగావుంది. ఆ మొదటి లెక్చరరు సైకిలుమీద వస్తూందని విన్నాను. ఆవిడ్ని నేను చూడనూ లేదు. అసలా స్త్రీఎవరో తెలుసుకోకుండానే ఆ పడినమ్మాయే నాకు ముందుగా చేరిన లెక్చరరనుకున్నాను.

సరే క్లాసుకు వెళ్ళాను. లేనిపోని ధైర్యంతెచ్చుకుని పిడచకట్టుకున్న నాలుకలు స్వాధీనం చేసుకుని హాజరువేసుకుని ఎకనమిక్సు గురించి చెప్పబోతున్నాను.

సైకిలు మీదనుండిపడ్డ అమ్మాయి గుమ్మందాకావచ్చి నన్నుచూసి ఆశ్చర్యపడి వెనుకడుగు వేసింది. వే నిక్కడే తెలివి తక్కువపని చేశాను. ఆమెనసలుపలుకరించకపోయినా బాగావుండునేమో.

"ఇది మీ క్లాసా?" అన్నాను.

"అవును" అంది మాంఛి పొగరుగా.

చచ్చాన్రా దేవుడా అనుకుని "సారీ మీ క్లాసయితే, తీసుకోండి" అని బయటకు వచ్చాను.

తరువాత ప్రిన్సిపాల్‌కు అంతా చెప్పాను. ఆయన నా అవివేకానికి విసుక్కుని "నీలో మార్పొచ్చిందనుకున్నా, కానీ మునుపట్లాగానే వున్నావ్" అన్నారు. తరువాత ఆ అమ్మాయి నేను నన్నట్లు లెక్చరరు కాదనీ, విద్యార్థినే అనీ, తెలుసుకుని నన్ను నేను నిందించుకున్నాను.

అనూ! నన్నుచూసి అందరూ నవ్వుతున్నారు. బయటకు వెళ్ళడానికే సిగ్గుగా వుంది. నాలాంటి వాళ్ళను చూస్తే, ఈ సంఘం ఎందుకింత పరిహసిస్తూంది? ఇక వుంటాను. నీ రాకకై ఎదురు చూస్తూ.

వెంకట్రావ్!"



వెంకట్రావు ఆశ్చర్యార్థకానికి గుండె బెదిరి బిదిరిపోయిన లలనామణి గృహంలో ... .... ...

"ఎంతగండం తప్పిందమ్మా ఇవ్వాళ. ఎవరైనా నవుతారని వైత్యంమానుకుంటారుటే పిచ్చిపిల్లా! అన్న సుశీల మాటలకు అడ్డంపస్తూ,

"వూరుకోవే అక్కా! ఈకథంతా అడ్డమయిన వాళ్ళకూ చెప్పి నన్ను నవ్వులపాలు చెయ్యాలని చూస్తున్నావ్!" అంది సరోజ.

"మా బావగారొచ్చాక ... .... ....."

"ఒసేవ్ నీకు పుణ్యముంటుంది. నువ్వూరుకో. జరిగిందేదో జరిగింది. ఒద్దీ గడ్డితిని నీకు చెప్పాను. ఇక బావకు తెలిసిందంటే నవ్వులపాల్జేస్తాడు.

సరోజకేం పాలుపోలేదు. ప్రపంచమంతా తన్నెగతాళి చేస్తున్నట్లు భావించింది.

అప్పుడే ఇంట్లో కాలుపెడుతున్న భాస్కర్రావు "ఆహా! ఏమిది? నిన్నగాక మొన్ననే రెండు మందల రూప్యంబులు ధారవోసికొన్న వాహనరాజంబున కెట్టి దుర్గతిపట్టె?" అన్నాడు.

సుశీల చాల్లే వూరుకోండి, అదసలే సిగ్గుతో ఏస్తూంటే " అంది.

భాస్కర్రావు బూటు విప్పుతూ, "ఈరోజు క్లబ్బులో ప్రతి వెధవా నా ప్రక్కనచేరి, "సారీ' అనేవాడే. నేను కాదయ్యా,పడింది మా మరదలని, నాకు కండలెవ్వెందుకని బయటపడేసరికి తలప్రాణం తోక కొచ్చింది." అన్నాడు.

"మీ క్కాస్త పుణ్యముంటుంది, కాసేపూరుకుందురూ! దాని కసలే అభిమానం జాస్తి" అని సుశీల సరోజ తరుపున వకాల్తా పుచ్చుకున్నది.

అయినా భాస్కరరావు తన ధోరణి తగ్గించలేదు. చివరకు సుశీల—.

"మీకసలభిమానం లేదు. ఇంతసేపూ ఇలా వాగుడుకాయలా వాగకపోతే, దారికడ్డంపడి వెకిలిగానవ్వి ఆడపిల్లను బెదరగొట్టిన ఆ వెకిలి పీనుగెవరో కనుక్కోకూడదూ!" అంది.

భాస్కర్రావు స్నానంచేస్తూ, "కాస్త వీపు తోము డియర్! చూస్తే వాడు పూర్వజన్మలో నా తమ్ముడేమో ననిపిస్తూంది. మరదలుపిల్ల విప వినలకు బెదిరి రోడ్డు కడ్డంపడ్డాడు పిచ్చివాడు" అన్నాడు జాలిగా.

"అంటే మీరేవీ కలుగజేసుకోరన్నమాట! ఇవ్వాలిలా జరిగింది. రేపు రెక్కపట్టుకు లాగుతాడు"

"లాగనియ్! నేను నీ చిన్నతనంలో నువ్వంటూ ఇలా తిరుగుతున్నప్పుడు నీ రెక్కపుచ్చుకు గదిలోకి లాగితే ఏం చేసేదానివి? అంతే! ఏదో ప్రణయకలాప మనుకోవాలి"

"రామ రామ! నీ నోటి కదుపూ పద్దూ లేకుండ పోయిం దేమండీ?"

భాస్కరరావు మరదలు గదితలుపు గుంజుతూ: "ఇదుగో అమ్మాయ్ ఆ బల్లమీద పెద్దద్దం ఇలాగియ్. వాడిసంగతి రేపు కనుక్కుంటాను ... వాడికోసం నువ్వు భోజనం మానుకోవడంఏమిటి?

"విన్నేనే మరదలా! నువ్వు వాడికోసం ఇలా అన్నం మానుకుని బెంగపెట్టుకోవటం ఛ్ఛీ. అబ్బే! ఏం బాగులే! రేపుదయిం వాణ్ణి నీముందు తెచ్చి నిలుచో బెడతాను. నీ యిష్టం వచ్చినట్లు చేసుకో!"

సరోజ రుద్రకాళి రూపంలో తలుపు ధన్ మని తెరచి, "ఏమిటి? నే నా కోతిమొహంకోసం బెంగపెట్టుకున్నానా? మీరంతా నన్నేడిపిస్తున్నారు. నా కన్నమూ వద్దు, సున్నమూ వద్దు ఫోం డిక్కడ్నుంచి" అంది వచ్చే దుఃఖాన్నాపుకొంటూ.

"ఇదిగో మరదలా! నువ్వలా అని లాభం లేదు. నే నన్నంతపనీ చేసి తీరతాను. రేపు వాడ్ని నీముందు హాజరు చేస్తాను. నువ్వే శిక్షయినా వేసుకో."

సరోజ శాంతించింది. "ఆయన పాపం కొత్త లెక్చరర్" అంది.

"వ్వాట్? నీవే దయతలిస్తే యింకేవుంది? అని నోరు తెరిచాడు.అక్కడనుంచి సరోజ వెళ్ళిపోయింది.

భాస్కరం సుశీల దగ్గరకు పోయి "సుశీ! మీ చెల్లెలు చూశావా? నాకే మస్కా వెయ్యాలని చూసింది."

"ఏవిటీ?" అంది ఏమీపాలుపోక.

"దీన్నే లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారు.. అంటే తెలుసా? బహుశా నీకు తెలిసుండదు. విను. సరోజ ఆ కొత్త లెక్చరుట. వాడ్ని ప్రేమిస్తూంది."

సుశీల భర్త నోరుమూస్తూ, "మీ కేమైనా మతి పోయిందేవండీ? లేకపోతే ఏవిటా మాటలు?

భాస్కరం ఏమరుపాటుగా వున్న సుశీలను గిరుక్కున తనవేపు తిప్పుకుని మొహంలో మొహం పెట్టి "మీ ఆడవాళ్ళింతే కామాలు, పైకి ద్వేషిస్తూనే వుంటారు, లోపల్లోపల ప్రేమ మరగ్గాగుతుంటుంది. ఈ రోజుల్లో కాలేజీ అమ్మాయిల ప్రేముంది చూశావ్, కాఫీహోటళ్ళలోని పాలలాంటిది. దానికి మరగకాగటమేకానీ, పొంగి పొర్లటమంటూ లేదు. ఎందుకో తెలుసా? గంట గంటకీ చెంబుడు, చెంబుడు నీళ్ళు కలుపుతూంటారు కనుక. " అన్నాడు. ఈసారి సుశీల నవ్వాపుకోలేక పొట్ట చేత్తోపట్టుకుని "అబ్బ వూరుకోండి. మీ మాటలకు నవ్వలేక చస్తున్నాం" అంటూ లోపలికి పోయింది.

*    *    *

ఒకరోజు వెంకట్రావు ఫాన్సీషాపులో ఏదో బేరం చేస్తున్నాడు. ఇంతలో భాస్కరరావు రాగా, కొట్టువాడు రాండిసార్! రండి! బోయ్! పంతులుగారికి కాఫీ పట్రా"అని నానా హంగామా పడుతున్నాడు. భాస్కర్రావేమో నా కేమొద్దు బాబోయ్ అని అంటున్నాడు.

వెంకట్రావు భాస్కరరావు గాబర్డిన్ సూటుని షిఫర్‌పిన్‌ని చూచి, నిలువుగుడ్లేసి ఎవరోచాలా పెద్దవాడనుకుని పక్క నొకాయన్ని "ఎవరండీయన?" అని అడిగాడు. అతగాడు వెంకట్రావు నొకసారి తేరిపారచూచి,"సుష్టుగా తిని మస్తుగా తిరగడానికున్న ఒక భాగ్యవంతుడు. దానికితోడు పలుకుబడి వున్నవ్యక్తి" అన్నాడు.

వెంకట్రావు"ఓహో!"అనుకున్నాడు. అంతలో సైకిలుషాపుడీలరొకడు వచ్చి "పంతులుగారూ! లేడీసైకి లొకటి యిదివరలో తీసుకున్నారు. ఇంకొద్దిగా కొరవుంది. దయచెయ్యండి ... " అని అర్థోక్తితో ఆగిపోయాడు.

భాస్కరరావు ఛీత్కారపదనంతో " ఆ సైకిలు తుక్కుతుక్కయిందోయ్. కుర్రవాణ్ణి పంపించు ఇస్తాను" అన్నాడు.

"ఏమిటలా అంటున్నారు? ఏమి జరిగిందేమిటి?"

భాస్కరరావు కడివెడుపంటాముదం, బానెడు పుల్లమజ్జిగా తాగినవాడి మొహంపెట్టి అది కొన్న వేళావిశేషం మంచిదికాదోయ్. మా మరదలు దానిమీదనుండి పడిపోయింది. యాక్సిడెంటు సీరియస్ కాదనుకో. కొద్దిగా దెబ్బలు తగిలాయి."

వెంకట్రావుగుండె సడన్‌గా ఆగిపోయింది· చచ్చాన్రా దేవుడా! రాకరాక యిక్కడికొచ్చిపడ్డానే! తన మరదలు పడడానికి కారణం నేనేనని తెలిస్తే తన పలుకుబడితో ఉద్యోగం వూడబీకుతాడేమోనని గబగబాఅడుగులు వేసుకుంటూ బయలుదేరాడు.

నెల్లూరుస్టేషనులోరైలాగగనే అనసూయని బండెక్కించిన తండ్రి "అమ్మా టిక్కెట్టిదిగో అతను స్టేషనుకి వస్తాడు. "అమ్మా మా అమ్మాయి తెనాలిలో దిగుతూంది కాస్త కనిపెట్టి వుండండి" అని పక్క నొక ముత్తయిదుకు అనసూయ భారం వప్పచెప్పాడు. రైలు కదిలింది. తండ్రి ఉత్తరీయంతో కళ్ళుతుడుచుకుంటూ, "ఉంటానమ్మా!"అన్నాడు. అనసూయ భారంగా తలను లోపలకు లాక్కుంది.

పెట్టంతా తొడ తొక్కిడిగా వుంది. పెన్నానది చూడాలని గున్న ఏనుగులాంటి మనిషి అనసూయ మీదనుండి కిటికీలోకి మెడను దూర్చాలని యత్నిస్తూంది. ఆవిడ ఓ చదరపుగజం స్థలాన్ని ఆక్రమించుకుని, దానిచుట్టూ బత్తాయిలు, డన్‌లప్‌గాలిదిండు, పక్కనే రెండు మూడు పుస్తకాలు అంతా అట్టహాసంగా వుంది. ఆవిడ వ్యవహారం చూస్తే, తన అధికృతను ప్రదర్శిస్తున్నట్లుగా కనుపించింది. ఇంకాపైన ఆవిడ తన వర్తులదేహాన్ని తనమీదనుండి పెన్నానదిని చూడటం మహాచిరాకనిపించింది అనసూయకు.

రైలు కుదుపుకు ఆవిడ వక్షస్థలం అనసూయని రాచుకుని ఉక్కిరి బిక్కిరి చేస్తూంది. అనసూయవిసుగ్గా!"వూపిరాడటంలేదండీ"అంది.

ఆవిడ కళ్ళంత చేసి, చేతులు తిప్పుతూ "ఇందా కెక్కావో లేదో ఇంత చిరాకా? నే నెంత దూరంనుండి వస్తున్నానో తెలుసా!" అంది సూర్యకాంతం లాగా.

మిగతా 63 వ పేజీలో)

# గురులఘువులు

[40 వ పేజీ తరువాయి]

"అదంతా నా కనవసరం. నాకు గాలాడటం లేదు. మీ సీట్లోకెళ్ళి కూర్చోండి"

ఇంతవరకూ ఆవిడమాట నెవరూ కాదనలేదు. ఏకఛత్రాధిపత్యంగా ఆ పెట్టెను పాలిస్తూంది. అనసూయ మాటలకు తల కొట్టేసినట్లు భావించి తన సీట్లోకెళ్ళి కూర్చుని కసిగా వస్తున్న కోపాన్నాపుకుంటూ, పుస్తకం అడ్డంపెట్టుకుని మధ్య మధ్యన బత్తాయి గింజలు తుపుకు తుపుకున వూస్తూంది. అనసూయను కసిగా చూస్తూ.

ఇంతలో ఏదో స్టేషన్‌లో రైలాగింది. ఒక బాలింతరాలు కళ్ళు తెరవని పసిగుడ్డుతో లోపలికొచ్చి స్థలంలేక నిల్చుంది. ఆ ఐరావతంలాంటి మనిషి ముగ్గురు మనుషుల స్థలా నాక్రమించుకుంది. ఎవరూ ఆమెకు సర్దుకో మనరు. చివరికనసూయ కల్పించుకుని "ఏవండీ! కాస్త కాలు తీస్తారూ" అంది.

ఆ పర్వతకాయం కదల్లేదు.

అనసూయ ఆ బాలింతరాల్ని లోపలికంటా తెచ్చి పుస్తకాలు తీసింది. "ఏయ్ ఆ పుస్తకాలక్కడ పెట్టు" అని పర్వతాకారం గద్దించింది.

అనసూయ ఆ మాటలనుపట్టించు కోకుండా 'నువ్విక్కడ కూర్చోవమ్మా!" అంది.

ఆ మహాకాయం కూర్చోబోతున్నపచ్చిబాలింతరాల్ని ముందుకుతోయడానికి సిద్ధంగా వున్నట్లు గ్రహించిన అనసూయ "ఏవమ్మోవ్! అతిగా మాట్లాడావంటే నిన్నూ నీ పుస్తకాలనూ అవతలకు గిరవాటు వేస్తాను జాగ్రత్త!" అని హెచ్చరించింది.

పెట్టెలో అంత గొళ్ళుమన్నారు.

ఆవిడ అహం దెబ్బతింది.

అనసూయకేసి కొరకొరగా చూస్తూ, "ఛ, ఛ! వెధవబండి " అంది.

మరొక స్టేషనులో ఆ గున్నేనుగుకు మరొక పిల్ల ఏనుగ తోడయింది. ఇద్దరూ అనసూయ వైపు చూస్తూ, ఇంగ్లీషులో ఏదో మాట్లాడుకున్నారు. వాళ్ళ సంభాషణలో తేలిన విషయ మేమిటయ్యా అంటే, ఆ ఐరావతం తెనాలిలో సుష్టుగ తిని మస్తుగా తిరగడానికుండి, ఇంత పలుకుబడు... తన అల్లుడింటికి వెళ్తూంది.

తెనాల్లో రైలాగగనే అనసూయ కట్టలు తెంచుకుంటున్న ఉత్సాహంతో స్టేషనంతా పరాచింది. వెంకట్రావుకిటికీలోంచి అనసూయ భుజంమీద చెయ్యి వేశాడు. అనసూయ ఉలిక్కిపడిచూసి 'మీరా' అంది. ఇద్దరి కళ్ళు క్షణంసేపు కలుసుకుని మిలమిలా మెరిసాయి. అనసూయ సిగ్గుతో తల వంచుకుంది.

పర్వతకాయం కోసం వచ్చిన సరోజ తల్లిని చూడకుండా "బావా! యీయనే కొత్తలెక్చరరు వెంకట్రావ్" అని భాస్కరరావుకు వెంకట్రావును చూపింది.

* * *

వెంకట్రావు క్లాసులో లెక్చరిస్తూ "వాట్ ఈజ్ ఎకనమిక్సు" అన్నాడు.

"అది తెలిస్తే మేమిక్కడెందుకుంటాం గురుడా!" ఒక విద్యార్థి సమాధానం. అంతా గొల్లున నవ్వారు. వెంకట్రావు తలకొట్టేసినంత పనయింది.

"ఎస్! సైలెన్సు! ఎకనమిక్సు అంటే తక్కువ డబ్బు ఖర్చుపెట్టి ఎక్కువ లాభాన్ని గడించడమన్నమాట. ఉదాహరణకు ఎండాకాలం వొచ్చింది వంకాయలు సవాసేరు మూణ్ణాలమ్ముతున్నాయ్ మీ అమ్మ వంకాయలు కొంటుందా? కొనదు చౌకగా దొరికే ఏ దోసకాయలో కూర చేస్తూంది అదే వంకాయలు చౌకగా దొరికినప్పుడు నీ కిష్టమైన వంకాయకూర వండుతూంది. ..." ఇల వూకదంపుడు సాగిపోతూంది.

"వంకాయకూర చాలా బావుంటుందండి!' ఒక విద్యార్థి లొట్టలు వేశాడు.

"చుట్టా, బీడీ, సిగరెట్!"

"చా! చా! గరంచా!"

"సినిమా పాటల పుస్తకాలండీ!"

అంతా చేపల మార్కెట్లులా తయారయింది.

"మీ కెవరికీ పాఠం సంగతి పట్టినట్లు లేదే" వెంకట్రావ్ ధైర్యం చేసి గద్దించాడు.

"కరెక్టు సార్!"

ఇంకొక మూలనుంచి బాగుబాగు!"

మరొక విద్యార్థి "గురూ! ఇవ్వాల్టికి చాల్లే గురూ! చాలా అలసిపోయారు. ఒక ఫిఫ్టి కాఫీ వేసుకొండి."

చివరికి కుర్రాళ్ళంతా బెంచీలమీదుగా హై జంప్ చేయడంతో కమలా సర్కస్‌లా తయారయింది. ఇంతలో బెల్ కొట్టారు. విద్యార్థులంతా హోలోమంటూ లేచి, "కొత్త మేస్టారు జిందాబాద్ వంకాయకూర వర్థిల్లాలి! కొత్త పంతులుగారికీ జై!" అని కాకిగోల చేశారు.

వెంకట్రావు కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యి ఖిన్నవదనంతో బయటకు నడిచాడు.

వరండాలోంచి ఆడపిల్లలంతా పోతున్నారు. వెంకట్రావేమో బిక్కు బిక్కు మంటూ, పక్కపక్కగా నడిచి పోతున్నాడు. సరోజ, మిగతా ఆడపిల్లల చెవిలో ఏదో వూదింది. హాలు హాలంతా పకపకలతో మారుమ్రోగింది. వెంకట్రావు చుర చురా చూచి, ముందుకు సాగిపోయాడు.

సరోజ "లలితా! ఈ సంవత్సరం లేడీస్ అసోసియేషన్‌కి స్టాఫ్ రిప్రజెంటిటివ్‌గా మేడంకు బదులు కొత్త లెక్చరర్‌ను నామినేట్ వేద్దామా?" అంది వేళాకోళంగా.

"ఎందుకే సరూ! ఆయన్ను మరీ అంత ఆటలు పట్టిస్తావ్?" అని సానుభూతి చూపింది లలిత.

"ఏమిటేవ్! ఆయన్ను వెనకేసుకొస్తున్నావు. నీ కేమైనా మేనత్త కొడుకేమిటి?" అంది ఇందిర.

అర్ధ సంవత్సరపు పరీక్ష పేపర్లు దిద్ది, క్లాసులో విద్యార్థులకిస్తూ—"మీకేమైనా సందేహాలున్నాయా?" అన్నాడు టీచరు.

ఒక విద్యార్థిలేచి—"నా పేపరు క్రింద మీరు వ్రాసిన రిమార్కు నాకు సరిగ్గా అంతు పట్టటం లేదండీ!" అన్నాడు

"ఓ అదా! నీ దస్తూరి పరమ చండాలంగా వుంది. బాగా వ్రాయటం నేర్చుకో!" అని అన్నాడు టీచరు,

"నాగేష్"

"నీ కేం తెలుసే ఆయన సంగతి. ఉత్త రోగ్ నన్ను సైకిలు మీదనుండి పడేశాడు. నిన్నేమో మా అమ్మ మద్రాసునుండివస్తూంటే ఈయన పత్తి నెల్లూరులో ఎక్కి మాట్లాడావంటే మూటా. ముత్లే పెన్నానదిలో పారేస్తా నండిట. ఇద్దరూ ఇద్దరే అడవి మనుషులు. వీడికీ, వీడి పెళ్ళానికూడా బుద్ధి చెప్పాలి" అంది సరోజ తన అక్కసునంతా వెళ్ళబోసుకుంటూ.

రోజులు భారంగాగడుస్తున్నాయ్. వెంకట్రావు ఉద్యోగజీవితం దినదిన గండంగా తయారయింది. పాపం ప్రతిరోజూ విద్యార్థులకర్థమయ్యేలా పాఠంచెప్పాలని చచ్చేట్లు చదివేవాడు. కానీ నోరు విప్పనివ్వరు. ఖర్మ!

ఒకరోజు వెంకట్రావు కాలేజీనుం డొచ్చి, చేతుల్లో ముహంపెట్టుకుని షేక్స్పియర్ నెం.7 ఫోజులో కూర్చున్నాడు.

అనసూయ వచ్చి, "ఏమిటండీ అలా వున్నారు? మీ అమ్మమ్మేమయినా జ్ఞాపకాని కొచ్చిందా?" అంది చెంగడ్డంపెట్టుకుని నవ్వుతూ.

"ఊనా! ఇహ అమ్మమ్మను స్మరిస్తూ కూర్చోవాల్సిందే!"

"ఏం అలా అంటున్నారు? " అని అతడిచేతిని తన చేతులలోకి తీసుకుంది.

"ఏమీ లేదు."

"సరేలే! భోజనానికి లేవండి"

"నా కాకలి లేదు. నువ్వు తిను."

"ఏమిటండీ! ఇవ్వాళలా వున్నారు? మళ్ళా ఆ సరోజ ఏమన్నా చేసిందా?"

"ఏం చెయ్యాలో అదే చేసింది. అంతా నా ఖర్మ. నే నేం చెప్పటం లేదనీ, నేను వాళ్ళ కనవసరమనీ, రిపోర్టు పంపించారు. ఉద్యోగం ఉంటుందో, వూడుతూందో తెలీదు. ఇటువంటప్పుడు అన్నెలా సహిస్తూంది?"

"ఓస్ ఇంతేగా! నే నేదో చక్రం అడ్డువేస్తాన్లే" అంది అనసూయ ధీమాగా.

"నువ్వా!" ఆశ్చర్యపోయాడు, వెంకట్రావ్ గొణుక్కొన్నాను. అయినా ఆ పిల్లంటే అంత కసుమేమిటండీ?"

"కాకపోతే ఆ అమ్మాయి రెండు చెవులూ నులిపెయ్యమనా? గోడకుర్చీ వేయించమనా నీ ఉద్దేశ్యం?"

"అంతకన్నా ముఖ్యమయిన శిక్ష వుంది. గట్టిగా రెండు చేతుల్లోకీ తీసుకుని నలిపేసుంటే"

"ఆపని నేను చెయ్యాలనే......?"

"ఓ! మీరా పని చేసుంటే నాకెంతో గర్వంగా వుండేదని"

"నే నలా చేయనని నీకు తెలుసు కనుక నైకలా అంటావు."

అనసూయ అదోలా నవ్వి "అందరికిమల్లే అసూయ పడతాననా? ఒక్కనాటికీ పడను. మీరా పని చెయ్యండీ, మళ్ళీ ఆ పిల్ల ... ..."

"ఛ! ఛ! ఆ మాటంటే నేన్నితో మాట్లాడను." "సర్లే భోంచేద్దురుగాని లేవండి"

ఆ మర్నాడు అనసూయ సరోజకు వెంకట్రావు పక్షాన క్షమార్పణ చెపుతానంది. వెంకట్రావు "పిల్లేదు, నా మూలంగా నువ్వేమీ ప్రతి గడపా త్రొక్కవసరం లేదు. ఆ క్షమార్పణేదో నేనే ఏడుస్తాలే" అన్నాడు.

"అవ్వ! ఆ పిల్లను క్షమార్పణకోరి మళ్ళీ ఏ ముహంతో కాలేజీలో అడుగు పెడతారండీ?"

ఇద్దరూ ఆరోజల్లా అలా ఘర్షణపడి పెడ మొహం, పెడముహంగా వున్నారు.

• • •

వెంకట్రావును వుద్యోగంలోంచి తీసే యత్నములో విజయమనదేనన్న భాస్కరరావు శంఖారావంతో మొదటగా సంతోషించింది సరోజ తల్లి. సుశీల చిన్నబుచ్చుకుని "మాడండీ! ఒకరి నోటి దగ్గర కూడును అధికారం లాగే కుక్కచేత లాగించటం మహాపాపం!" అంది.

తల్లి అందుకుని "క్లైల్లో నాకు జరిగిన అవమానం అంతా, యింతా? అదేమో పుస్తకాలను పెట్టెలోంచి గిరవాటేస్తానంటుంది? వాడేమో ముక్కుపచ్చలారని పసిపిల్లను పట్టపగలు, క్లాసులో అవమానం పరుస్తాడూ? పెద్దంతరం, చిన్నంతరం లేకుండా స్త్రీల జోలికి పోయేవాళ్ళు ఇతింతే కావాలి" అని తన అక్కసంతా వెళ్ళబోసుకుంది.

ఇంత జరిగింతరువాత తను చేసిన అన్యాయమేమో ననిపించింది, సరోజకు. విద్యార్థుల కర్తమయ్యేలా పాఠం చెప్పాలని యత్నించే వెంకట్రావు దీనవదనమే కళ్ళల్లో మెదిలింది, సరోజకు.

కాలేజీ మొదలైంది.

రేపు తనకా కాలేజీ ఋణం తీరిపోతుందని తెలియని వెంకట్రావు చివరి లెక్చరు వినడానికి వెళ్ళాలి. అలా వెళ్ళడానికి తన కెంత గుండె నిబ్బరం కావాలి?

తరువాతతను చేసినఅన్యాయానికి జీవితాంతం తన శీలానికిపడి అల్లాడుతాడు..

సుశీల వచ్చి అడిగింది, "కాలేజీకి వెళ్ళలేదటె సరూ!" అని

"మనసేమీ బాగుండలే దక్కా! అయినా ఏ ముహం పెట్టుకుపోనక్కా ఇవ్వాళ!" అంది సరోజ దిగులుగా. సరిగ్గా అదే సమయానికి సరోజతల్లి రొప్పుకుంటూ, రోజుకుంటూ వచ్చి "అదీ వచ్చిందే ... ఇంట్లో ఎవరూ లేరు ఎలాగే బాబూ!" అంటూ అటూ ఇటూ ఖంగారుగా తచ్చాడుతూంది.

సుశీల, సరోజ బయటకు వచ్చారు. ఆ గేటు తోసుకుని లోపలకువస్తూ, "కొత్త చుట్టాన్ని భాస్కరరావుగారి మరదల్ని చూద్దామనొచ్చాను" అంది అనసూయ.

సుశీల "రండీ మీవారు కాలేజీ లెక్చరరు కాదూ! అంది. సరోజ తల్లి పిలుస్తున్నా లెక్క చేయక తీర్చిదిద్దినట్లున్న అనసూయ దివ్య మంగళ విగ్రహాన్ని ఆశ్చర్యంతో చూడసాగింది.

సుశీల "ఈ అమ్మాయి మీవారిశిష్యురాలు" అని సరోజను పరిచయం చేసింది.

"గట్టిపిల్లే! సరోజ కదూ మీ పేరు?" మీరే కాలేజీలో పనిచేస్తున్నారనుకుని వారు పారపడి క్లాసు వదిలేసారటగా" అంటూ అనసూయ నవ్వింది.

సరోజ "అవునండీ" అంది తప్పుచేసినదానికి మల్లే.

అనసూయ అటూ, ఇటూ చూసి, "మీ అమ్మగారేరీ? వారిపట్ల కొంచెం పెడసరంగా ప్రవర్తించాను. క్షమార్పణవేడుకోవాలి."అన్నది.

ఇంతలోనే ఆ ఐరావతం రాగా, ఆమె చేతులు పట్టుకుని "పిన్నిగారూ! చిన్నపిల్లలం, ఏదో పెంకిగా పోతూంటాం. పెద్దలు మీరు క్షమించాలి." అంది ప్రాధేయపడుతూన్నట్లుగా. ఆ మహాకాయం సంతోషం పట్టలేక, క్రిందమీదై పకబిగిని మూడు పల్టీలు కొట్టినంత పని చేసింది.

తరువాత అందరూ ఖుషీగా కులాసా కబుర్లు చెప్పుకున్నారు. అనసూయ చివరకు సరోజను చూపిస్తూ, "ఇప్పుడీమె ఎంత చిన్నపిల్లో, ఇంతకన్నా పదిరెట్లు పసిపిల్లవాడొకడు మా యింట్లో వున్నాడు. అతని చేష్టలవల్ల మీకేదైనా కష్టం కలిగితే, మన్నించమని కోరుతున్నాను. ఆయనకేమీ తెలీదు. నాకు తెలిసింది ఆయనకు తెలిసిందల్లా ఆ చదువే!" అని సరోజ చేతులు పుచ్చుకుని "నీ చిన్నక్క కోర్కెను మన్నించవా చెల్లీ" అంది.

• • •

కాలేజీనుండి వెంకట్రావు యింటికొచ్చేసరికి తలుపు తాళం వేసుంది. వెంకట్రావుకి, ఏనాడూ లేనిదానికి పెళ్ళాంమీద ఎంత కోపం వస్తూందో అంతా వచ్చింది. ఆవిడ ఎక్కడ కెళ్ళిందో కూడా తెలుసుకోగలిగాడు.తనువెళ్ళవద్దన్నా వెళ్ళిందంటే తనమీద పిసరంతైనా గౌరవం లేనట్టేనా! తనక్కడకు పోయి, తనభర్త పట్టి తెలివి తక్కువ బద్దమ్మని చెప్పి, ఆ అమ్మాయిని రిపోర్టు ఉపసంహరించుకోమని అడుగడానికే వెళ్ళుంటుంది.

ఛీ! ఛీ! కాలేజీ లెక్చరరు వెంకట్రావు పరువంతా డామేజి ఐందే?

ఎంత నైచ్యం!? ఎంత హీనం?!!

ఇలా ఆలోచిస్తూ బయట కుర్చీలో కూర్చున్న వెంకట్రావుకు కునుకు పట్టింది. తలుపులు తాళం తీస్తున్న అలికిడికి లేచి, ఆ మనిషి అనసూయనుకుని లాగి ఒక లెంపకాయ యిచ్చి, "ఎక్కడికెళ్ళావ్? నే వెళ్ళవద్దన్నానా? " అని మళ్ళీ చేయెత్తాడు. ఆ ఎత్తినచేతి నట్నే ఒక మృదు హస్తం పట్టుకుంది.

వెంకట్రావు వెనక్కు తిరిగిచూచి, "సరోజ! అని భయపడి పిల్లిగంతేశాడు.

వెంకట్రావిచ్చిన లెంపకాయకు చెంప సవిరించుకుంటున్న అనసూయ "బాల్లెండీ! మీ పరిహాసాలు. మళ్ళీ మా చెల్లెలి నవమానపరచదలుచు కున్నారా!" అంది.

వెంకట్రావుతల గిర్న తిరుగుతోంది. ఎలాగో లోపలకు వచ్చి లైటు వేశాడు. సరోజ యింటికి వెళ్తానని బయలు దేరింది.

"దయచేసి, మానాయింటిదాకా వదిలిపెట్టి రారూ!" అనసూయ ప్రాధేయపడింది.

వెంకట్రావు సరోజతో బయల్దేరాడు. సరోజ తప్పుచేసినదానిలా ఏదో చెప్పాలని పెగలని గొంతుతో "మా ... స్టా .... రూ.... !" అని వెంకట్రావువైపు దీనంగాచూచింది.వెంకట్రావు కళ్ళు అప్పటికే నిజాంసాగర్ చెరువులాఅయ్యాయి.

★

---

# పెళ్ళిళ్ళసత్రం

[51 వ పేజీ తరువాయి]

కళ్యాణనగరంని తనలో వివాహ ప్రయత్నము వృద్ధునికి తనకు జరిగిన సంభాషణ ఆమెను చంపుటకు తానుచేసిన ప్రయత్నం సర్వము దాపరికము లేకుండా తెల్పినాడు. ఈ విషయం వింటున్న వీరవర్మ భార్య ఆశ్చర్యపోయింది. తమ వివాహం దేవలోకంలోనే స్థిరపడినదని తెలిసికొన్న ఆదంపతుల ఆనందానికి హద్దులు లేక పోయాయి. ఈ విషయం మెలగా ఉజయినీ నగరమంతటా వ్యాపించింది. అందరూ ఆశ్చర్యపోయారు. ఈ వార్త నెమ్మదిగా కళ్యాణనగరానికి పాకింది. ఆ నగర వాసులందరూ విస్తుపోయారు. అప్పటినుండి వీరవర్మ బసచేసిన ఆ సత్రాన్ని కళ్యాణనగరంలో అందరూ 'పెళ్ళిళ్ళ సత్ర' మని పిలువసాగారు.

---

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2.
Editor: Neelamraju Venkata Seshaiah